

ఇందిరమ్మ లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం

డిచ్‌పల్లి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కమలపూర్ సచివాలయంలో మంగళవారం ఇందిరమ్మ కమిటీ సభ్యులతో మండల ప్రత్యేకాధికారి మోహన్, ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ఎంపిక చేసినవారికే ఇల్లు అందజేస్తామని, ఈ కమిటీల్లో లబ్ధిదారుల వివరాలు ఇది వరకే నమోదు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పెద్దొళ్ల శ్రీనివాస్, ఆశిరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గెలుపుతో..

బీజేపీలో జోష్!

- ఉమ్మడి జిల్లా పార్టీ నేతల్లో పెరిగిన జోష్
- వచ్చే 'స్థానిక' ఎన్నికల్లో ఇదే రీతిలో పనిచేసేందుకు ఏర్పాట్లు
- పంచాయతీలు, మండల పరిషత్, జడ్పీలో పాగా వేసేందుకు ప్రయత్నాలు



నిజామాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని గెలుచుకోవడంతో పార్టీ శ్రేణుల్లో జోష్ పెరిగింది. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో క్యాడర్ సమన్వయంతో పనిచేసి అభ్యర్థిని గెలిపించడంతో తమకు కలిసి వస్తుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూడా గెలిస్తే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు తిరుగు ఉండదని భావిస్తున్నారు. ఇదే జోష్‌తో మరింత సత్తా చాటే విధంగా కార్యకలాపాలను నిర్వహించేందుకు నేతలు సిద్ధమవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, మున్సిపల్‌లో ప్రాతినిధ్యం వహించేలా ఇప్పటినుంచే పనులు చేసే విధంగా ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ఇదే స్పిరిట్‌తో ఈ ఎన్నికల్లో పనిచేసిన క్యాడర్, అనుబంధ సంఘాలను పూర్తి స్థాయిలో వినియోగించుకునే విధంగా సిద్ధమవుతున్నారు. మొదటి సారిగా మండలిలో ప్రాధాన్యత రావడంతో సమస్యలను ప్రస్తావించే అవకాశం ఏర్పడినట్లు పార్టీ నేతలు భావిస్తున్నారు. గ్రాడ్యుయేట్ కూడా గెలిస్తే తమకు మరింత కలిసి వస్తుందని అంచనా వేస్తున్నారు.

సత్తా చాటిన బీజేపీ

ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడిజిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమురయ్య గెలిచారు. మొదటి ప్రాధాన్యత ఓటుతోనే ఆయన సత్తా చాటారు. సమీప ప్రత్యర్థి పీఆర్‌టీయూ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డిపై ఆయన గెలిచారు. ఈ నియోజకవర్గం నుంచి గతంలో పీఆర్‌టీయూ తరపున మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కూర రఘోత్తంరెడ్డిలు ప్రాతినిధ్యం వహించారు. ప్రతీ ఎన్నికల్లో నూ పీఆర్‌టీయూ యూనియన్ అండదండలతో సత్తాచాటారు. కానీ ఈ ఎన్నికల్లో మాత్రం అన్ని ఉపాధ్యాయ సంఘాలు పోటీలో ఉన్నా మొదటి సారిగా రాజకీయ పార్టీ వైపు ఉపాధ్యాయ ఓటర్లు మొగ్గారు. బీజేపీ తరపున పోటీ చేసిన మల్క కొమురయ్యను గెలిపించారు. భారీమెజార్టీతో ఆయన మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలిచారు. ఈ ఎన్నికల్లో పార్టీ తరపున ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య మండలిలో అడుగు పెడుతుండగా ఉపాధ్యాయులు కూడా ఈ దఫా ఆయనకే పట్టం కట్టారు. నాలుగు దఫాలు పీఆర్‌టీయూకు మద్దతు ఇచ్చిన ఉపాధ్యాయులు ఈ దఫా సాంప్రదాయానికి భిన్నంగా విద్యాసంస్థల యజమానికి పట్టం కట్టారు. ప్రతీ ఎన్నికల్లో తమకు తిరుగులేదని భావించిన పీఆర్‌టీయూ సంఘం నేతలు ఈ ఓటమితో కంగుతినగా మొదటి ప్రాధాన్యత ఓటుతోనే బీజేపీ అభ్యర్థిని గెలిపించడం ఆయా సంఘాల నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. సంఘంలోని నేతలు సమస్యల పరిష్కారానికి కృషి చేయకపోవడం ఉపాధ్యాయులను పట్టించుకోకపోవడం వల్లే మూకుమ్మడిగా (తరువాయి 8వ పేజీలో..)



• నిర్మాణంలో నాలుగు లైన్‌ల రోడ్ల నిర్మాణం

• రుద్రూర్ వద్ద కొనసాగుతున్న పనులు

హైవేల పనులు చకచకా..!

- మెదక్ నుంచి రుద్రూర్ వరకు 765 డి నాలుగు లైన్‌ల నిర్మాణం
- బోధన్ నుంచి భైంసా వరకు కొనసాగుతున్న 161 డీబీ లైన్‌ల నిర్మాణం
- ఈ ఏడాదిలోపు పూర్తయ్యే విధంగా పనులు
- మహారాష్ట్ర నుంచి ఛత్తీస్‌ఘఢ్‌కు వెళ్లే విధంగా ఈ రోడ్ల నిర్మాణాలు

నిజామాబాద్, మార్చి4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉమ్మడి జిల్లా పరిధిలో రెండు జాతీయ రహదారుల నిర్మాణాలు చకచకా సాగుతున్నాయి. మెదక్, నిర్మల్ జిల్లాలను కలుపుతూ ఈ రెండు నేషనల్ హైవేల పనులు సాగుతున్నాయి. ఉమ్మడి జిల్లా నుంచి నిర్మాణం అవుతున్న ఈ రోడ్ల కోసం పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేస్తున్నారు. ఈ జిల్లాలతోపాటు మహారాష్ట్రతో అనుసంధానం చేయడంతో జాతీయ రహదారుల ద్వారా వెళ్లేందుకు జిల్లా వాసులకు అవకాశం వచ్చింది. ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతం వారు కూడా జిల్లా మీదుగా మహారాష్ట్రకు వెళ్లేందుకు ఈ రోడ్ల ద్వారా అవకాశం కలుగుతుంది. మెదక్ నుంచి రుద్రూర్ వరకు 765 డి నాలుగు లైన్‌ల రోడ్డు నిర్మాణం రెండు బిట్‌లుగా పనులు కొనసాగుతున్నాయి. బోధన్ నుంచి భైంసా వరకు 161 డిబి నాలుగు లైన్‌ల రోడ్ల నిర్మాణం జరుగుతుంది. ఈ రోడ్ల నిర్మాణం కోసం టెండర్లు వేసిన కాంట్రాక్టర్లు తక్కువకు వేయడం రోడ్లకు అవసరమైన ఇసుక, మట్టి అందుబాటులో సరైన సమయంలో రాకపోవడం వల్ల నిర్మాణాలు ఆలస్యమవుతున్నాయి. కొన్నిచోట్ల పనులు ఆలస్యంగా జరుగుతుండటంతో రహదారుల వెంట వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. పనులన్నీ నాణ్యతంగా చేపట్టడంతో పాటు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని పలు గ్రామాల వారు కోరుతున్నారు. రుద్రూర్ నుంచి బాన్సువాడ వరకు నిర్మాణం కొనసాగుతుండగా బోధన్ నుంచి భైంసా రోడ్డు నిర్మాణం కూడా వేగంగా సాగుతున్నాయి. ఈ నాలుగు లైన్‌ల రోడ్ల కోసం ఉమ్మడి జిల్లా అధికారులు భూసేకరణ పూర్తి చేయడంతో పాటు ఇసుక, మట్టి కోసం అవసరమైన అనుమతులను మంజూరు చేశారు. ఉమ్మడి జిల్లా యంత్రాంగం తరపున సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ రోడ్ల నిర్మాణం పూర్తయితే మహారాష్ట్రతో పాటు ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్‌కు వెళ్లే వాహనాలు ఉమ్మడి జిల్లా మీదుగా వెళ్లే అవకాశం ఏర్పడుతుంది.




• రుద్రూర్ వద్ద బ్రిడ్జి పనులు ఇలా..

94 కిలోమీటర్ల మేర..

ఉమ్మడి జిల్లాల పరిధిలో రెండు జాతీయ రహదారుల నిర్మాణం కొనసాగుతున్నాయి. మెదక్ నుంచి (తరువాయి 8వ పేజీలో..)

రంజాన్ వేళలు

బుధవారం	గురువారం
ఇఫ్తార్ సా.6.30	సహర్ ఉ.5.09



ఉపవాస దీక్షలతో మనోవాంఛలకు తెరపడుతుంది. ఉపవాస స్థితిలో పేదల పట్ల సానుభూతి.. వారి ఆకలి దప్పికలను గుర్తుకు తెస్తాయి.



పీహెచ్‌సీలో వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

నిలిచిన పనులకు ప్రతిపాదనలు పంపాలి

- సాంఘిక సంక్షేమ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

మెండోర, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): సాంఘీక సంక్షేమబాలికల పాఠశాలలో అర్ధాంతరంగా నిలిచిపోయిన పనుల ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సంబంధిత ఆధికారులకు ఆదేశించారు. మంగళవారం మండలంలో పోచంపాడ్ సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాంఘీక సంక్షేమ పాఠశాలలో కిచెన్ కం డైనింగ్ హాల్ స్టోర్‌రూం డార్మెటరీలకు సందర్శించి బియ్యం, కూరగాయలు, పప్పుదినుసులు, వంట నూనె, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు సరుకుల స్టాక్‌రిజిష్టర్ తనిఖీ చేశారు. పాఠశాల ప్రహరీతో కూడిన సువిశాలమైన పాఠశాల ఆవరణకు గమనించిన కలెక్టర్ ప్లేగ్రౌండ్ గురించి ఆరాతీశారు. కిచెన్‌లో నిరుపయోగంగా ఉన్న స్టీమ్ యూనిట్‌ను వినియోగంలోకి తేవాలని 500 పైచిలుకు మంది విద్యార్థినిలు కొనసాగుతున్నందున అన్నం, ఇతర ఆహార పదార్థాలు ఉంచి శుభ్రతతో చక్కగా వండడానికి ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం పోచంపాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్యసేవల తీరును గమనించారు. అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వైద్యులు, సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. బ్లడ్ శాంపిల్స్ సేకరిస్తూ మధుమేహం, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణ వాటి బారినపడిన వారికి అందిస్తున్న చికిత్సల గురించి వైద్యాధికారులను తెలుసుకున్నారు. అన్నిరకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. కలెక్టర్‌వెంట తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ (తరువాయి 8వ పేజీలో..)



ఈవీఎం గోదాంను పరిశీలిస్తున్న కలెక్టర్



పంటను రక్షించుకునేందుకు రైతుల అష్టకష్టాలు

- ఎండిపోతున్న వరి
- పంటను చూసి ఆందోళన

.... వివరాలు 7లో

వ్యవసాయ పంపు సెట్లకు

దొంగల బెడద

- ఉమ్మడి కోటగిరిలో మూడు నెలల్లో 30కి పైగా విద్యుత్ బాక్సుల దొంగతనం
- ఒక్క ఎత్తొండ శివారులోనే 10 విద్యుత్ బాక్సుల చోరీ
- రూ.వేలల్లో నష్టపోతున్న రైతులు
- పోలీసులకు ఫిర్యాదు చేసినా.. ఫలితం శూన్యమే!



విద్యుత్ వైర్లు కట్ చేసి స్టార్టర్ డబ్బాను ఎత్తుకెళ్లిన దృశ్యం



చోరీ జరిగిన ప్రాంతంలో దొరికిన కంటి వైద్య పరీక్షల ఓపీ రిసిప్ట్

కోటగిరి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): పంటలకు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసుకున్న పంపుసెట్ల వద్ద దొంగల బెడద ఎక్కువైంది. గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి పంపుసెట్లతోపాటు విద్యుత్ బాక్సులను తరుచూ ఎత్తుకెళ్తూ రైతులకు తీవ్రనష్టం కలిగిస్తున్నారు. చేసేదేమీ లేక రైతులు మళ్లీ రూ.వేలు ఖర్చుచేసి మోటార్లు, బాక్సులను కొని ఏర్పాటు చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది.

మూడు నెలల్లో 30కి పైగా..

కోటగిరి ఉమ్మడి మండలంలో ఈసమస్య తీవ్రంగా మారింది. గడిచిన 3నెలల్లో సుమారు 30కి పైగా విద్యుత్ స్టార్టర్ బాక్సులు చోరీకి గురికాగా, ఒక ఎత్తొండ గ్రామంలోనే 10కి పైగా బాక్సులను దొంగలు ఎత్తుకెళ్లారు. పంపుసెట్లకు విద్యుత్ సరఫరా చేసేందుకు ఉన్న బోర్డులోని ఫ్యూజ్‌లను దొంగలు తొలగించి, విద్యుత్ కనెక్షన్ కట్ చేస్తున్నారు. విద్యుత్ కనెక్షన్లలో ఉన్న రాగితీగలని తొలగించి ఎత్తుకెళ్తున్నారు. ఉమ్మడి మండలంలో వేలాది ఎకరాల్లో వరి, మొక్కజొన్న, ఆయిల్‌పామ్ పంటలను రైతులు సాగు చేస్తున్నారు. నిజాంసాగర్ నీరు సకాలంలో అందని పక్షంలో రైతులు తమ వ్యవసాయ పంప్ సెట్లపై ఆధారపడి పంటలు సాగుచేస్తున్నారు. వేలాది రూపాయలు ఖర్చు చేసి వ్యవసాయ పంపు సెట్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. అయితే కొందరు వ్యక్తులు స్టార్టర్ డబ్బాలు, ఫీజులు, సర్వీస్ వైర్లు దొంగలు ఎత్తుకు వెళ్తున్నారు. ఇటీవల మండలంలోని కోటగిరి - ఎత్తొండ ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న ఓ రైతు పొలంలో ఇప్పటికే మూడు స్టార్టర్ డబ్బాలు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. బాలరాజు అనే కౌలు రైతుకు చెందిన మూడుస్టార్టర్ డబ్బాలు పోయాయని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఒక్కో స్టార్టర్ డబ్బా ఖరీదు సుమారు రెండున్నర వేలు కాగా, తరచూ డబ్బాలు చోరీకి గురికావడంతో ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.వేలు ఖర్చుచేసి డబ్బాలు బిగిస్తే రెండు, మూడు రోజుల్లోనే చోరీకి గురికావడం రైతులను కలవరపెడుతోంది. ఒక్క ఎత్తొండ శివారులోనే 10కి పైగా స్టార్టర్‌డబ్బాలు ఇటీవల చోరీఅయ్యాయి. ఇటీవల కొడిచర్ల ఎత్తిపోతల పథకం వద్ద ట్రాన్స్‌పార్మర్లను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి కాపర్, ఆయిల్ చోరీ చేశారు. గతంలో హెగ్డోలి, కొల్లూరు, సుంకిని ఎత్తిపోతల పథకాల వద్ద ఇలాంటి పరిస్థితి తలెత్తింది. లింగాపూర్‌లోని (తరువాయి 8వ పేజీలో..)

మూడు స్టార్టర్ డబ్బాలను ఎత్తుకెళ్లారు..

• బాలరాజు (కౌలు రైతు, ఎత్తొండ)



కోటగిరి గ్రామ శివారులో సుమారు 12 ఎకరాలు కౌలుకు తీసుకొని వరి పంట సాగు చేశాను. పొలంలో వ్యవసాయ పంప్ సెట్‌ల వద్ద ఉన్న స్టార్టర్ డబ్బాలు మూడు సార్లు దొంగతనానికి గురయ్యాయి. జనవరిలో రెండుసార్లు, ఫిబ్రవరిలో మరోసారి చోరీ జరిగింది. రాత్రివేళల్లో పంపుసెట్ విద్యుత్ వైర్ స్టార్టర్ బాక్సులను ధ్వంసం చేసి ఎత్తుకు వెళ్తున్నారు. ఇప్పటికే సుమారు రూ.10 వేలు ఖర్చు చేశాం. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశాం. దొంగతనాలను అరికట్టేందుకు పోలీసులు తగిన చర్యలు చేపట్టాలి.

విద్యార్థులూ.. విజయీభవ

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- పరీక్షలు రాయనున్న 36,222 మంది విద్యార్థులు
- జిల్లా వ్యాప్తంగా 57 పరీక్షా కేంద్రాలు
- నిమిషం నిబంధన లేనట్టే..

నిజామాబాద్ అర్బన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లను జిల్లా ఇంటర్మీడియెట్ బోర్డు అధికారులు పూర్తిచేశారు. జిల్లావ్యాప్తంగా ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 36,222 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. జిల్లావ్యాప్తంగా 57 పరీక్షాకేంద్రాలను ఏర్పాటుచేశారు. బుధవారం ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం పరీక్ష ప్రారంభం కానుంది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షను నిర్వహించనున్నారు. ఈనెల 5వ తేదీ నుంచి 25వ తేదీ వరకు పరీక్షలు జరుగనున్నాయి. నిమిషం నిబంధన ఏమీ లేదని, ఐదు నిమిషాల వరకు విద్యార్థులను అనుమతించనున్నట్లు ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారులు తెలిపారు. అయినప్పటికీ విద్యార్థులు 8గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అప్పటి నుంచే విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమనించనున్నట్లు అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేయనున్నారు. పరీక్ష జరిగే సమ యాల్లో పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచనున్నారు.



• 17,789 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు

బుధవారం ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1 పరీక్షతో ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. జిల్లా వ్యాప్తంగా జనరల్ విద్యార్థులు 15,053 మంది, వొకేషనల్ విద్యార్థులు 2,736 మంది విద్యార్థులు మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరుకానున్నారు. ద్వితీయ సంవత్సరం జనరల్ రెగ్యూలర్ విద్యార్థులు 13,944 మంది, ప్రైవేటు (సప్లిమెంటరీ) 2,128, వొకేషనల్ రెండవ సంవత్సరం రెగ్యూలర్ 2,042 మంది, ప్రైవేటు 319 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. జిల్లావ్యాప్తంగా 57 పరీక్షాకేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకోసం 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 2 ఎయిడెడ్, 2 సాంఘిక సంక్షేమ, 2 మైనార్టీ రెసిడెన్షియల్, 7 మోడల్‌జూనియర్ (తరువాయి 8వ పేజీలో..)

బోధన్‌లో మొరాయించిన రైల్వే గేట్


బోధన్‌లో రైల్వే గేట్ మొరాయించిన దృశ్యం

● ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులకు ఇబ్బందులు

బోధన్ రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న రైల్వే గేట్ మొరాయించడంతో ట్రాఫిక్ స్తంభించింది. వాహనదారులు ఎండ వేడిని తట్టుకోలేక అనేక ఇబ్బందులు పడ్డారు. మంగళవారం ఉదయం 12.55 నిమిషాల సమయంలో రైల్వే గేట్ మొరాయించింది. సాంకేతిక లోపంతో గేట్ తెరచుకోకపోవడంతో బోధన్ - బాన్సువాడ రహదారిపై ఇరువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలు వెళ్లే క్రమంలో రైల్వే అధికారులు గేట్లు వేసి తిరిగి గేట్‌ను తెరిచే సమయంలో గేట్ మొరాయించింది. దీంతో రైల్వే సిబ్బంది గేట్‌ను తెరిచేందుకు అనేక రకాల చర్యలు చేపట్టారు. గంట పాటు రైల్వే అధికారులు మరమ్మతులు చేపట్టి గేట్‌ను బాగు చేశారు. గంట పాటు ప్రయాణీకులు ఎటు వెళ్లలేక ట్రాఫిక్‌లోనే ఇరుక్కుని ఎండకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో


ఉపాధిహామీ కూలీల హాజరును పరిశీలిస్తున్న ఎంపీడీవో

రెంజల్,మార్చి 4(ఆంధ్రజ్యోతి):మండలంలోని దూపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను మంగళవారం ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ పరిశీలించారు. కూలీలకు సంబంధించిన హాజరు పట్టికను పరిశీలించి చెరువులో చేపడుతున్న పనులను పరిశీలించారు.కూలీలు మొత్తం 56మంది హాజరు కావడంతో కూలీల సంఖ్యను పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలును సూచించారు. వేసవి దృశ్య ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో కూలీలకు తాగునీరుతో పాటు ఎండ తగలకుండా పనిప్రదేశంలో షమీయానాలను ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను సూచించారు.

విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని అలవర్చుకోవాలి


విద్యార్థులకు మోటివేషన్ చేస్తున్న సహన

మోర్తాడ్‌మార్చి4 (ఆంధ్ర జ్యోతి):విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని అలవర్చుకోవాలని మోటివేటర్ టి. సహన అన్నారు. మంగళవారం మండలంలోని సుంకెట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ అంశాలపట్ల మోటివేటర్ టి.సహన శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు వివిధ అంశాలపై అవగాహన కోసం ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు మనోధైర్యంతో ఉండాలని, తనలో ఉన్న లక్షణాలు చెప్పుకోవాలని, పాజిటివ్ మైండ్ సెట్‌తో ఉండాలని, డబ్బు సంపాదించడంతో పాటు సేవ చేయడం కూడా తప్పనిసరి అనివిద్యార్థులకు బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంతోష్‌కుమార్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం


దగ్ధమైన దుస్తులను చూపుతున్న బాధితురాలు

బోధన్‌రూరల్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని 17వ వార్డు ఉర్దూగల్లీలో మామిడివద్ద మంగళవారం ఒడ్డెమ్మ అనే మహిళ రేకుల ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదానికి గు రైంది. స్థానికులు విషయాన్ని ఒడ్డెమ్మ కుటుంబ సభ్యులకు తెలపడంతో హుటాహుటినా ఘటన స్థలానికి తరలివచ్చారు. మంటలు ఎగిసిపడటంతో మంటలను అర్పడం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు మనుమరాలి పెళ్లికి రూ.లక్షా 50 వేల డబ్బును, ఐదు తు లాల బంగారాన్ని ఇంట్లో పెట్టి తమ మనుమరా లికి పెళ్ళి బట్టల కొనుగోల్లుకై నిజామాబాద్ వెళ్లడం జరిగిందన్నారు. అనంత రం విద్యుత్ షాక్ ఘటనను విద్యుత్ అధికారులు, అగ్ని మాపక అధికా రులకు తెలియజేశామన్నారు. అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంట లను అదుపులోకి తీసుకువచ్చి మంటలను ఆర్పారు. ఈ అగ్ని ప్రమా దంలో నగదు, బంగారం, నిత్యావసర సరుకులు, బట్టలు అగ్నికి ఆహుతి అయ్యాయని బాధిత కుటుంబసభ్యులు పేర్కొన్నారు. ప్రభుత్వంఆదుకోవాలని కోరారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

ఆర్మూర్‌రూరల్, మార్చి4(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఏర్గట్ల రాజుబాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడలు, సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పోచ న్న, డీఈఓభూమన్న వినోద్, హెచ్‌ఎం చేతనకుమారి, పెర్కిట్ హెచ్‌ఎం శ్రీనివాస్, సుమన్, అశోక్, గంగాధర్, రవి, వినోద్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు కంటి పరీక్షలు

ముప్కాల్, మార్చి4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించినట్టు ఎస్‌వో జి.వినోద అన్నారు. మంగళవారం పాఠశాలలో జాతీయ అంధత్వ నివారణ పథకం రాష్ట్రీయ బాల్ స్వస్థ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సూర్యనారాయణ,ఏఎన్‌ఎం స్వరూపరాణి, మమత, ఆప్తాల్మిక్ వైద్యుడు గురురాజ్, తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్ హైస్కూల్‌లో బాలికలకు అవగాహన

వేల్పూర్, మార్చి4(ఆంధ్రజ్యోతి):వేల్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీసీ ఈసీ, షీటీం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థిని లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీజీహెచ్‌ఎం రాజ న్న, హెడ్‌కానిస్టేబుల్ నారాయణ,మహిళ కానిస్టేబుల్ సౌజన్య, సు మతి, రాజ్‌పాల్,ఇన్‌చార్జీ ఉపాధ్యాయులు, విద్యార్థినులు,పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

బాన్సువాడటౌన్ , మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మినీ అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ నాయకులు ఖలీల్ అన్నారు. అరెస్టు అయినవారిలో మినీ అంగన్‌వాడీ టీచర్లు, తదితరులున్నారు.

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం


ముప్కాల్ ఆలయంలో లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

ముప్కాల్, మార్చి4(ఆంధ్రజ్యోతి):ముప్కాల్ మండల కేంద్రంలోలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవ మూర్తులను పట్టువస్త్రాలు ధరించి ఎదుర్కోలుగా బాజభజంత్రీలతో మండ పానికి తీసుకువచ్చి వేదమంత్రోచ్ఛారణాల మధ్యఅంగరంగా వైభవంగా లక్ష్మీ నర్సింహస్వామి కల్యాణాన్ని నిర్వహిచారు.ఈకల్యాణాన్ని భక్తులుపాల్గొన్నా రు. అనంతరం నిర్వహించిన అన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

● వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి విగ్రహ ఉత్సవాలు ప్రతిష్ఠాపన

డొంకేశ్వర్: డొంకేశ్వర్ మండలం అన్నారం గ్రామంలో లక్ష్మీ నర్సింహస్వామి నామస్మరణాలతో పులకరించిన భక్తిశ్రద్ధలతో గ్రామస్థులు వేదపండితుల మధ్య విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాన్ని మొదటి రోజు వైభవంగా ప్రారంభించారు.ఆలయ ఆవరణలో పండితులు ముందుగా జలదివాసము పూజలు నిర్వహించారు. కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహారాజ్ పూజల్లో పాల్గొని ప్రతీ ఒక్కరు భక్తిమార్గాన్ని అలవార్చుకోవాలని వివరించారు. మహిళలు మంగళహారతులతో స్వామివారి విగ్రహాన్ని ప్రధాన వీధులగుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

● ఘనంగా నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

కోటగిరి: గ్రామ శివారులో కొత్తగా నిర్మించిన ఆల యంలో నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్ర ముఖ వేద పండితులు రాజు మహారాజు ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన వేద మంత్రోచ్ఛారణ మధ్య కొనసాగింది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మీనర్సింహస్వామి ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహిస్తున్న పురోహితులు

కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు : ఎంఈవో


విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న మండల విద్యాశాఖ అధికారి

కోటగిరి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కోటగిరి ఎంఈఓ శ్రీనివాసరావు పేర్కొన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం వార్షికోత్సవ వేడుకలలో భాగంగా 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. దేశ విదేశాల్లో ఎంతోమంది విద్యార్థులు స్థిరపడ్డారన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నిర్వహించడం విద్యార్థుల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ ఎంఈఓ శంకర్, పిఆర్‌టియు నాయకులు బర్ల సాయిలు, ఉదయ్ చందర్, హర్షిద్ హుస్సేన్, రవీందర్, నాయకులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

బోధన్ రూరల్: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి రాజీమంజుషా అన్నారు. మంగళవారం సాలూర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లె జనార్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టాలన్నారు. పరీక్షల కంటే భయ పడవద్దని, ఇష్టపడి చదివితే విజయం సాధించవచ్చు న్నారు.అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తహ సీల్దార్ శశిభూషణ్, గెజిటెడ్ హెడ్‌మాస్టర్ శంకర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు గం గారం, డిస్కో సాయిలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి



పోస్టుకార్డులను చూపెడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

ఆర్మూర్‌టౌన్, మార్చి4(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న రూ.8వేల కోట్ల పైచిలుకు స్కాలర్‌షిప్ ఫీజు రియింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు ప్రిన్స్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డు ద్వారా డిమాండ్‌లను పంపారు. విద్యరంగానికి కనీసం 20శాతం నిధులు కేటాయించాలని, పేదవిద్యార్థులు, పూర్వవిద్యార్థుల స్కాలర్‌షిప్ మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని, ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్‌లు ఇవ్వడంలేదని, విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యు డివిజన్ ఉపాధ్యక్షుడు హుస్సెన్, నాయకులు రాహుల్, కళ్యాణ్, పవన్, అక్షయ్, ప్రణయ్, నిఖిల్, భువనేష్, తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ పాఠశాల తనిఖీ

కమ్మర్‌పల్లి,మార్చి 4:(ఆంధ్రజ్యోతి)కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో రాజా శ్రీనివాస్ మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల రికార్డులను విద్యార్థుల హాజరుశాతాన్ని పరిశీలించి విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేవిధంగా చూడాలని స్థానిక హెచ్.ఎం రాజేశ్వర్‌కు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి ప్రభుత్వ మెనూ ప్రకారం రుచి సుచికరమైన భోజనాలు అందించాలని నిర్వాహకులను ఆదేశించారు.

నవీపేటలో బైక్ చోరీ

నవీపేట, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కందకుర్తి రోడ్డు సమీపంలో ఉన్న వైన్స్ వద్ద మంగళవారం బైక్‌చోరీకి గురైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నవీపేటకు చెందిన పి.అశోక్ తన సీడీ డీలక్స్ బైక్‌ను వైన్స్ వద్ద నిలిపి పక్కనే ఉన్న పర్మిట్ రూమ్‌లోకి వెళ్లాడు. తిరిగి వచ్చిన తరువాత చూస్తే బైక్ కనిపించలేదు. వైన్స్‌లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా గుర్తు తెలియని వ్యక్తి మారుతాళం చెవితో బైక్‌ను ఎత్తుకెళ్లినట్లు నమోదు అయింది. ఈ విషయంపై బాధితుడు నవీపేట పోలీసులకు సమాచారం అందించాడు. గత వారం పది రోజులలో మండల కేంద్రంలో పదికిపైగా బైక్‌లు చోరీకి గురయ్యాయి. బైక్ దొంగలను త్వరగా పట్టుకుని వారిని కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతీ రైతును ఆదుకోవాలి

కామారెడ్డి టౌన్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి రైతును ఆదుకోవాలని కిసాన్‌సంఘ్ జిల్లా అధ్యక్షుడు పైడి విఠల్‌రెడ్డి అన్నారు. మంగళవారం కిసాన్‌సంఘ్ 46 వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు పెద్దఅంజన్న, జోనల్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాజేష్, సాయిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, మండల అధ్యక్షుడు చిన్నఅంజన్న, మండల ప్రధానకార్యదర్శి భాస్కర్, భైరవరెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెట్టుకు ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

ఎల్లారెడ్డి,మార్చి 4 (ఆంధ్రజ్యోతి): భార్య వివాహేతర సంబంధమే భర్త చావుకు కారణం అయిన సంఘటన ఎల్లారెడ్డి పట్టణంలో చోటు చేసుకుంది. మంగళవారం స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన మ్యాతరి, సతీష్ 42సంవత్సరాలు. అతనికి 17సంవత్సరాల క్రితం గాంధారి మండలం గౌరారం గ్రామానికి చెందిన అనితతో పెళ్లయింది. వీరిద్దరికీ ఇద్దరు కుమారులు ఉన్నారు. సతీష్ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఎల్లారెడ్డి పట్టణంలో నూతనంగా పేదలకు అందించిన రెండు పడక గదుల ఇల్లు రావడంతో భార్య పిల్లలతో గృహప్రవేశం చేసుకొని అక్కడే నివాసం ఉంటున్నాడు. సతీష్ భార్య అనిత వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకొని కొద్ది రోజులుగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయని, ఈ క్రమంలో మార్చి మూడో తేదీ రాత్రి సమయంలో భార్యాభర్తల మధ్య పెద్దగా తగాదా రావడంతో మనస్థాపానికి గురైన సతీష్, తన ఇంటి సమీపంలో ఉన్న కోళ్ల ఫారం వద్ద ఉన్న చెట్టుకు ఉరేసుకొని మృతి చెందినట్లు గ్రామస్తులు పోలీసులకు తెలిపి నట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం ఉదయం సతీష్ మృతి దేహాన్ని గమనించిన గ్రామస్థులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు, సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలంకు చేరుకొని, మృతుడి, తల్లి మ్యాతరి పద్మ తన కుమారుడి మృతిపై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చోరీకి గురైన బైక్ లభ్యం

నవీపేట, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఇటీవల చోరికి గురైన బైక్ మంగళవారం లభ్యమైంది. గత వారం రోజులుగా మండల కేంద్రంలోని పలు వీధులలో బయట నిలిపి ఉంచిన పలు వురు బైక్‌లను గుర్తు తెలియని దొంగలు అపహరించారు. ఇందులో చోరికి గురైన హోండా షైన్ బైక్‌కు మంగళవారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ప్రహరీ గోడ వెనుక వైపున లభ్యమైంది. స్థానికుల సమాచా రం మేరకు సంబంధిత బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. లభ్యమైన బైక్‌కు చెందిన లైట్ ముందు భాగం ధ్వంసం చేయడంతో పాటు నెంబర్ ప్లేట్‌తో సహా పలు పార్ట్‌లను దొంగలు తొలగించారు. సంఘటన స్థలంలో లభ్యమైన పలు ఆధారాల మేరకు బైక్ దొంగలను పట్టుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అంక్సాపూర్‌లో అంగన్‌వాడి కేంద్రం తనిఖీ


అంక్సాపూర్‌లో అంగన్‌వాడి కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీడీవో

వేల్పూర్, మార్చి4(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాన్ని మంగళవారం ఎంపీడీవో బాలకిషన్ తనిఖీ చేశారు. ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న పౌష్టికాహారాన్ని ప్రతీరోజు పిల్లలకు అందించాలని సూచించారు. వండే వంట పాత్రలు ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలని, ఆహార పదార్థాలు, కూరగాయలు తాజాగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్‌లు, గ్రామకార్యదర్శి తదితరులు ఉన్నారు.

పోచంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్క్ అవుట్

వేల్పూర్, మార్చి4(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు మంగళవారం ఎంపీడీవోబాలకిషన్, ఇతర అధికారులు మార్కవుట్ ఇచ్చారు.ఈసంద ర్భంగా ఎంపీడీవో బాలకిషన్ మాట్లాడుతూ మండలంలో పోచంపల్లి గ్రామానికి మొదటిదఫా కింద ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయ న్నా రు. మంజూరైన కొన్ని ఇళ్ల నిర్మాణానికి మార్కవుట్ చేశామని, మరో మూడు రోజులలో మిగిలిన ఇళ్ల నిర్మాణాలకు మార్కవుట్ ఇవ్వడం జరుగుతుందని లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ పీడీ ప్రభు, సహయ ఇంజనీర్ సత్యనారాయణ, కార్యదర్శి సమత, ఇతర గ్రామాల కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

11న డిగ్రీ కళాశాలలో కార్యశాల

ఆర్మూర్‌టౌన్,మార్చి4(ఆంధ్రజ్యోతి):ఈనెల 11న పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వర్క్‌షాప్ ఆన్ జీఎస్టీ తీయరి టు ప్రాక్టిస్ అనే అంశంపై కార్యశాల నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ యూనివర్సిటీ కామర్స్ డీన్ ప్రొఫెసర్ జి.రాంబాబు, రిసోర్స్‌పర్సన్ డాక్టర్ జి.శ్రీనివాస్, మహేందర్‌లు హాజరవుతారని ఆయన తెలిపారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో అధ్యాపకులు జి.లింగన్న, ఇ.రాజ్‌కుమార్, ఎస్.అంబర్‌సింగ్, జాన్‌సుకుమార్, వి.శ్యామ్‌కుమార్, రహమన్, వెంకటేశ్వర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్

ఆర్మూర్‌టౌన్,మార్చి4(ఆంధ్రజ్యోతి):పట్టణంలోనిజిరాయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలను మున్సిపల్ కమిషనర్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని సందర్శించి మెను ప్రకారం భోజ నా న్ని ఏర్పాటు చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. విద్యార్థులకు కనబడే విధంగా మెనును ఏర్పాటు చేయాలని హెచ్‌ఎంకి సూచించారు.ఆయన వెంట మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి సరఫరా సక్రమంగా చేయాలి

బీర్కూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ భాను ప్రకాష్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల ను ఆదేశించారు. మంగళవారం బీర్కూర్ మండల కేంద్రంలోని ఎంపి డిఓ కార్యాలయంలో ఎంపిడిఓ భాను ప్రకాష్ పంచాయతీ కార్యదర్శుల తో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అనీల్, మహబూబ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పకడ్బందీగా నిర్వహించాలి


పాలెంలో మధ్యాహ్న భోజన వంటకాలను తనిఖీ చేస్తున్న ఎంపీడీవో

మోర్తాడ్, మార్చి4(ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు మెనూప్రకారం నిబంధనల మేరకు భోజన సదుపాయాలు కల్పించాలని ఎంపీడీవో తిరుమల అన్నారు. మంగళవారం మండలంలోని పాలెం ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడి సెంటర్‌లను తనిఖీచేశారు.పాఠశాలలో మధ్యాహ్నబోజన వంటకాలను స్వయంగా పరిశీలించారు.విద్యార్థులు భోజనం చేస్తున్నప్పుడు వారిభోజనాన్ని, వంటలను పరిశీలించారు.అంగన్‌వాడీ సెంటర్‌లో కూడా పరిశీలించి పిల్లలకు నిబంధనల మేరకు పోషక ఆహారాన్ని అందించాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులతో మాట్లాడారు. వీరి వెంట ఎంపీవో శ్రీధర్, కార్యదర్శి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విజయోత్సవ సంబరాలు


పొతంగల్‌లో బాణాసంచా కాలుస్తున్న బీజేపీ నాయకులు

కోటగిరి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్కా కొమురయ్య ఘన విజయం సాధించడం పట్ల బీజేపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. పోతంగల్ మండల కేంద్రంలో మంగళవారం బిజెపి నాయకులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హన్మాండ్లు, మక్కయ్య, నాగం సాయిలు, శేఖర్, అశోక్, కిరణ్, శంకర్ తదతరులు పాల్గొన్నారు.

నవీపేట:ఇటీవల జరిగిన మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కొమురయ్య గెలుపొందడం పట్ల మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వంశీ మోహన్, శ్రీనివాస్ గౌడ్, పిల్లి శ్రీకాంత్, ఆనంద్, రాజేందర్ గౌడ్, రాము, ప్రవీణ్, రాధ పాల్గొన్నారు.

అంకాపూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం


అంకాపూర్‌లో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న మార చంద్రమోహన్

ఆర్మూర్‌రూరల్, మార్చి4(ఆంధ్రజ్యోతి):ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో మంగళవారం రోడ్డు నిర్మాణ పనులను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీచైర్మన్ మార చంద్రమోహన్ ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.10లక్షలతో బోడగుట్ట హనుమాన్ మందిరం వద్ద సీసీరోడ్డు నిర్మించనున్నారు.ఈకార్యక్రమంలో మార్కెట్‌కమిటీ డైరెక్టర్ మట్ట అమృత్‌రావు, మాజీ ఎంపీ టీసీ ఎంసీ.గంగారెడ్డి, గోపాల్, గంగామోహన్, ఆలయ కమిటీ సభ్యులు రవి, సంతోష్, కిషన్, బీమయ్య పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ అందించడమే ప్రభుత్వ ధ్యేయం


విద్యుత్ సిబ్బందిని అభినందిస్తున్న దృశ్యం

● ట్రాన్స్‌కో డీఈ ఎం.డి.ముక్తార్

బోధన్ రూరల్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంతో పాటు అన్ని గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం విద్యుత్ అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తాము కూడా ఆ విధంగా విధులు నిర్వహిస్తున్నామని బోధన్ ట్రాన్స్‌కో డీఈ మహ్మద్ ముక్తార్ తెలిపారు. మంగళవారం బోధన్ మండలంలో విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని కరెంట్ పనులు చేయాలని, విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బోధన్ ట్రాన్స్‌కో కార్యాలయంలో అవగాహన కల్పించారు. జేఎల్‌ఎం, ఏఎల్‌ఎం, ఎల్‌ఎం, సిబ్బంది సంస్థ అభివృద్ధికి అందిస్తున్న అపరిమిత సేవలను ప్రశంసిస్తూ వినియోగ దారులకు నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగేందుకు కష్టపడే విద్యుత్ సిబ్బంది సేవలను గుర్తించి బహుమతులను అందజేసి గౌరవించడం జరిగిందన్నారు. ప్రతి విద్యుత్ సిబ్బంది తమ బాధ్యతగా భావించి విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ నగేష్‌కుమార్, బోధన్ టౌన్-1 ఏఈ నాయిని కృష్ణ, గంగాధర్, పెంటయ్యాచారి, జనార్ధన్, రమేష్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవీపేట, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): నేటి నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియేట్ పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని నవీపేట మోడల్ కళాశాల ప్రిన్సిపాల్, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తెలిపారు. నవీపేట, రెంజల్ మండలాలతో పాటు రెంజల్ మండల మైనారిటీ బాలికల గురుకుల కళాశాల, మోకన్‌పల్లి కేజీబీవీ కళాశాల, నవీపేటలోని నవోదయ జూనియర్ కళాశాలలకు చెందిన 401 మంది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

కోటగిరి:కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కైసర్ పాషా పేర్కొన్నారు. జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 217 మంది, ద్వితీయ సంవత్సరంలో 229 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి 8.30 గంటల కల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు.

ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష

ఆర్మూర్‌టౌన్, మార్చి4(ఆంధ్రజ్యోతి): డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డ దండోల దాసు అనే వ్యక్తికి రెండు రోజుల సాధారణ జైలు శిక్షను సెకండ్ క్లాస్ న్యాయాధికారి గట్టు గంగాధర్ విధించినట్లు మంగళవారం ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. ఆర్మూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అతిగా మద్యం తాగి వాహనాన్ని నడుపుతున్న దాసును గుర్తించి కోర్టులో ప్రవేశపెట్టగా రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువడించినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

ఫటా..ఫట్...

మహిళలను ఉన్నత స్థానానికి చేర్చడమే లక్ష్యం

● ఉదయశ్రీ, మెప్మా టీఎంసీ



ప్రశ్న: మున్సిపల్ పరిధిలో ఇప్పటి వరకు ఎన్ని మహిళ సంఘాలు ఉన్నాయి, కొత్త మహిళ సంఘాలు ఏర్పాటు చేస్తున్నారా?

జవాబు: ఇప్పటి వరకు మున్సిపల్ పరిధిలో 11వేల 60 మహిళా సంఘాలు ఉన్నాయి. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 46 కొత్త సంఘాలను ఏర్పాటు చేశాం.

ప్రశ్న: మహిళలకు ఏ విధంగా అభివృద్ధి చెందేలా తోడ్పడుతున్నారు?

జవాబు: మహిళ సంఘం ద్వారా వడ్డీలేని రుణాలు, స్త్రీనిధి ద్వారా సెల్ఫ్ లోన్‌లను బ్యాంకుల ద్వారా ఇప్పిస్తున్నాం.

ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని సంఘాలకు ఎంత లోన్ అందజేశారు?

మెప్మా టీఎంసీ: ప్రస్తుతం 149సంఘాలకు రూ.17కోట్ల 87లక్షల 87వేల లోన్ సౌకర్యం కల్పించాం. అలాగే ఇందిరా మహిళ శక్తిద్వారా 74మందికి రూ.ఒక కోటి 81లక్షల 95వేల లోన్‌లను అందజేశాం.

ప్రశ్న: మహిళలకు చిన్నపరిశ్రమలకు సహకారం అందించారా?

జవాబు: ఇప్పటికే ఏడు గ్రూపులకు బ్యాంకుల ద్వారా చిన్న పరిశ్రమలకు సహకారం అందించాం. ఏడు గ్రూపులకు కలిసి రూ.54లక్షల 50వేల లోన్ అందజేశాం.

ప్రశ్న: వీధి వ్యాపారులకు మెప్మా ద్వారా ఏలాంటి సహకారం అందించారు?

జవాబు: పీఎం స్వనిధి ద్వారా రూ.10వేల నుంచి రూ.50వేల వరకు వీధి వ్యాపారులకు రుణం అందజేస్తున్నాం. ఇప్పటికే 6504మంది వీధి వ్యాపారులకు మెప్మా ద్వారా రుణాలు అందజేశాం.

● (ఆంధ్రజ్యోతి, ఆర్మూర్ టౌన్)

ఎమ్మెల్యేను కలిసిన జక్రాన్‌పల్లి వీడీసీ సభ్యులు



ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని సన్మానించిన జక్రాన్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు

జక్రాన్‌పల్లి, మార్చి4 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని జక్రాన్‌పల్లి వీడీసీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కలిశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపతిరెడ్డిని రూరల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సొప్పరి వినోద్, జక్రాన్‌పల్లి మాజీసర్పంచ్ కాట్‌పల్లి నర్సారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి వసంత్‌రావు, వీడీసీ సభ్యులు కలిశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. ఆర్‌అండ్‌బీ రోడ్డు మిగిలిపోయిన పనులు రూ.50 లక్షల మండల పరిషత్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు చేపట్టే బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనికి ఎమ్మెల్యే మిగిలి పోయిన పనులకు ప్రారంభించాలని ఈ నిధులను కంటిన్యూ చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి సానుకూలంగా స్పందించారని, త్వరలో మిగిలిపోయిన పనులకు చేసేందుకు సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి జక్రాన్‌పల్లి వీడీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్రాన్‌పల్లి వీడీసీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నూతనంగా నిర్మించిన గ్రంథాలయాన్ని పరిశీలించిన చైర్మన్

భీమ్‌గల్, మార్చి4 (ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలోని కుమ్మరిగల్లీలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయాన్ని చైర్మన్ అంజిరెడ్డి రాజారెడ్డి మంగళవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. మిగిలి ఉన్న పనులు, ఈనెల చివరి వరకు పూర్తి చేయాలని, ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశాలిచ్చారు. త్వరలో తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల అవకాశాలు ఉన్నందున భవనాన్ని నిరుద్యోగులకు ఉపయోగంలోకి తీసుకురావాలని తెలిపారు. పాఠశాల సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని గ్రంథ పాలకుడును ఆదేశించారు. గ్రంథాయ అభివృద్ధి విజయమై స్థానిక కాంగ్రెస్ నాయకులతో అడిగి చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జెజె. నర్సయ్య, మాజీఎంపీపీ కన్నె సురేందర్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు పర్స అనంత్‌రావు, కాంగ్రెష్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆరేపల్లి నాగేంద్ర బాబు, మాజీ కౌన్సిలర్‌లు మల్లెల రాజాశ్రీ, లక్ష్మణ్, సీహెచ్.గంగాధర్, దరావత్ లింగయ్య, మైనారిటీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ జీషాన్, సాయిబాబా, మొండి దినేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



భీమ్‌గల్ గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్

లోక కల్యాణార్థం మహా సుదర్శన యాగం



ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం



● బాలయోగి కృష్ణ మహరాజ్

ఆలయంలో సుదర్శన యాగం నిర్వహిస్తున్న దృశ్యం

బోధన్ రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): లోక కళ్యాణార్థం కోసం ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని కోరుతూ బోధన్ పట్టణంలోని బసవ తారకనగర్‌లో గల కోట మైసమ్మ సహిత లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ 13వ వార్షిక బ్రహ్మోత్సవం సందర్భంగా మహా సుదర్శన యాగం కార్యక్రమం నిర్వహించినట్లు బాలయోగి కృష్ణ మహరాజ్ పేర్కొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా మంగళ వారం ఆలయంలో వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపకులు పసులోటి గోపి కిషన్ తెలిపారు. ఉదయం నుంచి ఆలయంలో పంచామృత ఫల అభిషేకాలు, మహా పూజ, హారతి ప్రత్యేక పూజలు, మహా సుదర్శన యాగం నిర్వహించామన్నారు. అనంతరం అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశామన్నారు. చుట్టూ పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా బాల యోగి కృష్ణ మహరాజ్ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ ప్రజలు ప్రతిరోజు తమకు నచ్చిన దేవాలయంలో ప్రదక్షిణ చేయాలని, దేవాలయంలో ప్రతీరోజు ఉదయం పూజలు నిర్వహిస్తే దోషాలు తొలగి సకల శుభాలు కలుగు తాయని ఈ సందర్భంగా భక్తులతో పేర్కొన్నారు. మహిళలు మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను తప్పకుండా పాటించాలన్నారు. యువకులు దేశం, ధర్మ రక్షణ కోసం పాటుపడాలన్నారు. హిందువులంతా ఐక్యతతో ఉండి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, పట్టణ ప్రముఖులు కిశోర్, సుధాకర్, కృష్ణ, భీమ్‌రావు, పరమేష్, విజయ్, గోవింద్, కుమార్, లోకేష్, గౌతమ్, లింగం, సిద్ధు, వికాస్, మారుతి, శశి,సంతూ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. బుధవారం రథోత్సవ కార్యక్రమం ఉంటుందని, ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ వ్య వస్థాపకులు గోపికిషన్ కోరారు. ప్రతీ సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా వార్షిక బ్రహ్మోత్సవం రెండో రోజు ఆలయం నుంచి సాయంత్రం 4 గంటలకు రథోత్సవ కార్యక్రమం ఉంటుందని, పట్టణ ప్రముఖులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. కావున ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని రథోత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

కాలభైరవ స్వామి ఆలయంలో వైభవంగా సింధూర పూజలు

రామారెడ్డి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రం - ఇసన్నపల్లి గ్రామాల మధ్య వెలిసిన దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలో పురోహితులు శ్రీనివాస్ శర్మ మంత్రోచ్చరణలతో పాలాభిషేకం, సింధూర, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక క్యూ లైన్ ద్వారా భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే విధంగా కొందరు వివిధ రకాల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు, దీపారాధన నిర్వహించారు. అనంతరం శనేశ్వర, నాగదేవత, శివాలయం, నవగ్రహాల గుడిదేవుళ్లకు మొక్కులు మొక్కి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామారెడ్డి మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి, సదాశివనగర్ మాజీ జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్ రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మెన్ గంజి సతీష్ గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడ్డం రవీందర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు దేవునికి దండా రూపంలో రూ.6,100 దండ రూపంలో దేవుని విగ్రహానికి వేశారు. అంతకుముందు ఆలయం వెనుక ఆవరణలో గల బావి నీటితో స్నానాలు చేసి తడి బట్టలతో భైరవుని గర్భగుడిలో తడిపూజలు నిర్వహించారు. ఒక్కొక్కరు ఒక్కో విధంగా భక్తులు హాజరై కట్న కానుకలు సమర్పించారు. భక్తులకు ఉచితంగా అన్నదానం నిర్వహించారు. తమకు ఇంకా కాలభైరవ స్వామి దేవుడు నచ్చితే మరింతగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బూర్ల ప్రభు రామచంద్రం గుప్తా, ఆలయ కమిటీ మాజీ చైర్మెనులు, మాజీ ధర్మకర్తలు, పంతులు వంశీ కృష్ణ, వివిధ శాఖల అధికారులు, వ్యాపారులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ సిబ్బంది నాగరాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మామిడిపల్లి ఆర్‌వోబీపై ప్రారంభమైన రాకపోకలు

ఆర్మూర్‌రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌వోబీ) పై నుంచి వాహనాల రాకపోకలు మంగళవారం ప్రారంభమయ్యాయి. నాలుగేళ్ల క్రితం రైల్వేఓవర్‌బ్రిడ్జి పనులు ప్రారంభించారు. నిధుల కొరత వల్ల పనుల్లో తీవ్ర జాప్యం జరిగింది. 2018లో ఆర్మూర్‌లోని మామిడిపల్లి, గోవింద్‌పేట్, మాక్లూర్ మండలంలోని అడవి మామిడిపల్లి వద్ద ఆర్ వోబీ పనుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించినట్లు ప్రచారం జరిగింది. నిధులు మంజూ రైనప్పటికీ పనులు నత్తనడకన సాగాయి. గోవింద్‌పేట్ ఆర్‌వోబీ ఏడాదిన్నర క్రితమే ప్రారంభం కాగా మామిడిపల్లి ఆర్‌వోబీ ఇప్పుడు ప్రారంభమైంది. మామిడిపల్లి వద్ద పనులు చేపట్టడంతో సుమారు ఏడాదికి పైగా హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు, ఆర్టీసీ బస్సులు గాంధీనగర్ మీదుగా హైవేపై నుంచి వెళ్లాల్సి వచ్చేది. దీంతో వాహన దారులు ఇబ్బందులకు గురయ్యారు. ఎట్టకేలకు మామిడిపల్లి ఆర్‌వోబీ పనులు పూర్తయి వాహనాలు వెళ్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మామిడిపల్లి ఆర్‌వోబీపై నుంచి వెళ్తున్న వాహనాలు



విద్యారణ్య భారతీస్వామికి తులాభారం చేస్తున్న భక్తులు

హనుమాన్ మాలధారులు భక్తి మార్గంలో నడవాలి

● హంపీ పీఠాధిపతి జగద్గురు విద్యారణ్య భారతీ స్వామి

పిట్లం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ మాలధారులు భక్తి మార్గం పాటించాలని హంపీ పీఠాధిపతి జగద్గురు విద్యారణ్య భారతీ స్వామీ సూచించారు. మంగళవారం పిట్లం మండలంలోని తిమ్మానగర్ హనుమాన్ ఆలయంలో హనుమాన్ మాలధారణ స్వాముల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ ప్రజలు, భక్తులు, హనుమాన్ మాలధారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమాన్ ఆలయంలో 250 మంది మాలధారణ వేసిన భక్తులకు హంపీ పీఠాధిపతి చేతుల మీదుగా మాల ధరించారు. గ్రామస్థులు, స్వాములు కలిసి హంపీ స్వామికి తులాభారం కార్యక్రమం చేపట్టారు. తిమ్మానగర్, హనుమాన్ ఆలయం హనుమాన్ నామస్మరణతో మార్మోగింది.

నవనాథ సిద్దులగుట్టను సందర్శించిన అయోధ్య మహరాజ్



సిద్దులగుట్టపై సిద్దేశ్వరునికి అభిషేకం నిర్వహిస్తున్న అయోధ్య మహరాజ్

ఆర్మూర్‌రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని పవిత్ర పుణ్య క్షేత్రం నవనాథ సిద్దుల గుట్టను మంగళవారం అయోధ్యకు చెందిన పరమానంద్‌జీ మహరాజ్ సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యులు పర మానంద్‌జీ మహరాజ్‌ను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సిద్దేశ్వరునికి పవిత్ర గంగజలాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం రామాలయం, దత్తాత్రేయ మందిరం, దుర్గమాత ఆలయం, హన్మాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పరమానంద్‌జీ మహరాజ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి.సుమన్, పి.సురేందర్‌రెడ్డి, కోడిగెల మల్లయ్య, చరణ్‌రెడ్డి, జిమ్మిరవి, హజారిసతీష్, బట్టు శంకర్, ఖాందేశ్ శ్రీనివాస్, సంధ్య, కొంతం మంజుల మురళీ, ప్రశాంత్‌గౌడ్, రామాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కుకునూర్‌లో భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన

వేల్పూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుకునూర్ గ్రామంలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (పసుపుబాలాజీ) దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాలతో అభిషేకం, పుణ్యాహవచనం, అంకురార్పణం, యాగశాల ప్రవేశం, మండప అర్చన, అగ్నిప్రతిష్ఠ, బలిహరం వంటి కా ర్యక్రమాలను గ్రామ వైదిక పురోహితులు ప్రశాంత్‌చార్యులు వేద మంత్రో చ్ఛరణాల మధ్య జరిగాయి. పసుపు బాలాజీ ఆలయం వద్ద జరుగుతున్న ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

పంటను రక్షించుకోవడానికి రైతుల అష్టకష్టాలు

● ఎండిన వరి పంటను చూసి ఆందోళన చెందుతున్న రైతులు



లాటిపల్లిలో పశువుల దాణాకు వరి పంటను కోస్తున్న రైతన్న



సిరికొండలో ట్యాంకర్ ద్వారా నీటిని పారిస్తున్న శ్రీనివాస్



ఎండిన వరి పంటను చూసి ఆందోళన చెందుతున్న రైతులు

సిరికొండ మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : యాసంగిలో సాగు చేసిన వరి పంటకు నీళ్లందక ఎండిపోతుండడంతో పంటను రక్షించుకోవడానికి రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో వర్షా కాలంలో ఎంతైతే వరి పంటను సాగు చేశారో దాదాపుగా అటు ఇటుగా రైతులు సాగు చేశారు. వర్షాకాలంలో వాగులు పారాయి.. చెరువులు నిండాయి కదా అనుకుని రైతులు వ్యవసాయ అధికారుల అంచనాల ప్రకారం సుమారు 22 వేల ఎకరాలలో వరి పంటను సాగు చేశారు. గత ఏడాది కంటే ఈ సారి వేసంగిలో ముందుగా వరి నాట్లు వేసిన రైతాంగానికి భూగర్భ జలాలు అడుగంటి రైతులకు షాకిచ్చినట్లయింది. ఫిబ్రవరి నెల ఆరంభం నుంచే బోరుబావుల్లో భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టం సాగాయి. నెలాఖరు వచ్చేసరికి దాదాపుగా బోరుబావులు వట్టిపోవడం జరగడం ప్రారంభమైంది. దీంతో కొందరు రైతులు చేతికొచ్చిన పంటను కాపాడుకోవడానికి ఆపసోపాలు పడుతున్నారు. ట్యాంకర్ల ద్వారా ప్రతీ రోజు నీళ్లను పారిస్తు వచ్చారు. పంట దక్కదు అనుకున్న రైతులు పశుగ్రాసంగా కోసి వేయడం జరిగింది. మరికొందరు రైతులు పశువులను మేపుతున్నారు. మరికొందరు రైతులు పంటను కాపాడుకోవడానికి వెయ్యి అడుగుల లోతు బోరుబావులు తవ్విస్తున్నారు. నీళ్లు వచ్చిన రతైలుల్లో కొంత ఉపశమనం కలుగుగా నీళ్లు రాని రైతులు దిగాలు పడుతూ రెండు రకాలుగా నష్టపోతిమి అంటు ఉసూరు మంటున్నారు. వేల రూపాయలు పెట్టు బడి పెట్టి నష్టపోతిమి అంటూ ఆందోళన చెందుతున్నారు. ఎండిపోయిన పంటలను చూసి రైతులు తీవ్రమైన ఆవేదనకు లోనవుతున్నారు.

ఇజ్రాయిల్ టెక్నాలజీ టెక్నాలజీ రాదాయే..

21 ప్యాకేజీ పనులు ఏమాయే..!?

ప్రాణహిత చేవేళ్ల పథకంలో 21వ ప్యాకేజీ పనుల పురోగతి లేక పాయే ఇజ్రాయిల్ టెక్నాలజీ అందుబాటులోకి రాకపాయే అని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇజ్రాయిల్ టెక్నాలజీలో భాగంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో మూడెకరాలకు పైపులైను తెచ్చి గోదావరి నీళ్లందిస్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరేళ్ల ఊదరగొట్టింది. కొంత మేరకు ప్రధాన పైపులైను పనులు చేసినప్పటికి వ్యవసాయ పొలాల్లో పైపులు వేయలేక పోయింది. దీంతో సిరికొండ, ధర్పల్లి మండలాల రైతులు బోరు బావులపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. ప్ర భు త్వం మారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పైపుల ద్వారా సాగు నీరందించే పథకం మరుగున పడ్డట్లయ్యింది. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో 21 ప్యాకేజీ గ్రావిటీ ద్వారా నీళ్లందిస్తామని చెప్పినట్లు చేస్తుందో లేదో ఇప్పటి వరకు స్పష్టతను ఇవ్వక పోవడంతో రైతుల్లో మరింత అందోళన మొదలైంది. ప్రభుత్వం రైతాంగానికి గోదావరి నుంచి సాగు నీళ్లందించే విషయంలో స్పష్టత నివ్వాలని సిరికొండ, ధర్పల్లి మండలాల రైతులు కోరుతున్నారు.

పింఛన్ల కోసం పోస్టాఫీస్‌కు తరలివచ్చిన వృద్ధులు

నాగిరెడ్డిపేట, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): వృద్ధాప్య, వికలాంగుల, వివిధ పింఛన్లను మంగళ వారం నుంచి పంపిణీ చేయడంతో నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని పోస్టాఫీస్‌కు పింఛన్ల కోసం వృద్ధులు, వికలాంగులు తదితరులు భారీగా తరలివచ్చారు. ఆసరా, వికలాంగుల, తదితర పింఛన్లు ఫిబ్రవరి మాసం చివరి వరకు పింఛన్ల కోసం వేచి చూసిన వృద్ధులకు పెన్షన్లు రాక పోగా, మార్చి నెల ప్రారంభం కావడంతో పోస్టాఫీస్ ఖాతాల్లో సోమవారం ప్రభుత్వం డబ్బులను జమ చేయడంతో పోస్టల్ సిబ్బంది మండలంలో మంగళవారం నుంచి పింఛన్లను పంపిణీ చేశారు. మంగళవారం పింఛన్లను పంపిణీ చేస్తున్నట్టు సమాచారం తెలుసుకున్న వృద్ధులు, వికలాంగులు తదితరులు మండల కేంద్రంలోని పోస్టాఫీస్‌కు భారీగా తరలివచ్చి తమ పింఛన్లు తీసుకున్నారు.



హైవేల పనులు చకచకా..

(5వ పేజీ తరువాయి)

రుద్రూర్ వరకు 765డీ జాతీయ రహదారి నిర్మాణమవుతోంది. ఈ రహదారి మొత్తం 94కిలోమీటర్ల మేర చేపట్టారు. రెండు బిట్‌లుగా చేసి కాంట్రాక్టర్లకు సంవత్సరంన్నర క్రితం అప్పచెప్పారు. మెదక్ నుంచి ఎల్లారెడ్డి వరకు 43 కిలోమీటర్ల దూరం కోసం రూ.399 కోట్లతో ఈ నిర్మాణాన్ని చేపట్టారు. రెండవ బిట్ ఎల్లారెడ్డి నుంచి రుద్రూర్ వరకు 51 కిలోమీటర్లు రూ.498కోట్లతో నిర్మాణం చేస్తున్నారు. ఈ రహదారులు చేపట్టిన కాంట్రాక్టర్లు నిర్ణీత నిబంధనల ప్రకారం అనుమతులను పొంది రోడ్లనిర్మాణం చేపట్టారు. టెండర్ సమయంలో 34 శాతం తక్కువకు వేసిన కాంట్రాక్టర్లు పనులు మాత్రం కొనసాగిస్తున్నారు. నాలుగు రహదా రులుగా విస్తరిస్తున్న ఈరోడ్డు పనులు రుద్రూర్ నుంచి మెదక్ వరకు చేస్తున్నారు. ప్రస్తుతం రుద్రూర్ నుంచి బాన్సువాడ వరకు పనులు కొనసాగుతుండగా మెదక్ నుంచి ఎల్లారెడ్డి వరకు కూడా పనులు జరుగుతున్నాయి. రెండు వేర్వేరు కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో ఈపనులను చేస్తున్నారు. ఇప్పటివరకు 31శాతం వరకు పనులను పూర్తి చేశారు. ఈ ఏడాది చివరిలోపు పూర్తిచేసే విధంగా ఒప్పందం చేసుకున్నారు. ప్రస్తుతం వేసవి మొదలు కావడం జూన్, జూలై వరకు పనులు వేగంగా చేసే అవకాశం ఉండటంతో త్వరగా పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. రుద్రూర్ నుంచి వర్ని మీదుగా నస్రుల్లాబాద్, బాన్సువాడ, నిజాంసాగర్, ఎల్లారెడ్డి వరకు ఈ పనులు కొనసాగుతున్నాయి. ఉమ్మడి జిల్లాపరిధిలో పనులు కొనసాగుతుండగా కొన్నిచోట్ల నత్తనడకన పనులు జరుగుతుండటంతో గ్రామాల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వచ్చిపోయే వాహనాలకు కూడా సమస్యలు ఎదురవుతున్నాయి. మట్టి, బీటీ రోడ్ల పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. కొన్నిచోట్ల ఇతర పనులు జరుగుతున్నాయి. రోడ్డు నిర్మాణం అయితే ఈ ప్రాంత వాసులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులో ఉండటనుండటంతో ఉమ్మడి జిల్లాల యంత్రాంగం కూడా సహకరిస్తోంది. పూర్తిస్థాయిలో పనులను కొనసాగించేలా చూస్తు న్నారు. ఈరోడ్లకు కావాల్సిన ఇసుక, మట్టి కోసం అనుమతులను కూడా మం జూరు చేశారు. జిల్లాలో బోధన్ నుంచి భైంసా వరకు కూడా నాలుగు లైన్‌ల రహదారి పనులు కొనసాగుతుంది. జాతీయ రహదారి 161 డీబీ కింద ఈ పనులను చేపట్టారు. ఈ పనులు వేగంగానే కొనసాగుతున్నాయి. పనులు చేప ట్టిన కాంట్రాక్టరు 30 శాతం లెస్‌కు దక్కించుకున్నా అనుమతులు వచ్చిన తర్వాత పనులను కొనసాగిస్తున్నారు. బోధన్, శాటాపూర్, ఫకీరాబాద్ మీదుగా బాసర, ముధోల్, భైంసా వరకు ఈ పనులు కొనసాగుతున్నాయి. ఈ పను లను రూ.386 కోట్లతో చేపట్టగా ప్రస్తుతం 75 శాతం పనులు పూర్తి అయ్యా యి. ఈ రోడ్డు నిర్మాణం పనులు కూడా ఈ సంవత్సరం చివరిలోపు పూర్తి చేయనున్నారు. బోధన్ నుంచి కోటగిరి మీదుగా మద్నూర్‌కు కూడా మరో నాలుగు లైన్‌ల రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రతిపాదనలు పూర్తికావడంతో త్వరలోనే ఈ రోడ్డు నిర్మాణం కూడా చేపట్టను న్నారు. మహారాష్ట్ర నుంచి వస్తున్న వాహనాలు మద్నూర్ నుంచి కోటగిరి, బోధన్ మీదుగా వెళ్లే విధంగా ఈ నిర్మాణం చేపట్టనున్నారు. మహారాష్ట్ర నుంచి ఛత్తీస్‌ఘడ్‌కు వెళ్లే వాహనాలు ఆర్మూర్, కోరుట్ల, జగిత్యాల, మంచిర్యాల మీదుగా మహారాష్ట్రలోని సిరువంచ నుంచి ఛత్తీస్‌ఘడ్ రాయిపూర్‌కు వెళ్లేలా ఈ నిర్మాణం చేపడుతున్నారు. దూరం తగ్గడంతోపాటు వాహనాలకు ఇబ్బందులు లేకుండా రవాణా చేసే విధంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో జరుగుతున్న జాతీయ రోడ్ల నిర్మాణం వల్ల ఈ ప్రాంత వాసులకు రవాణా సేవలు మరింత మెరుగు కానున్నాయి. మహారాష్ట్రతో అనుసంధానం పెరగడంతో పాటు ఇతర ప్రాంతాలకు కూడా సరుకు రవాణా చేసేందుకు ఈ నాలుగు లైన్‌ల రహదారులు ఉపయోగపడనున్నాయి. జాతీయ రహదారుల సంస్థతో ఒప్పందం ప్రకారం ఈ సంవత్సరం చివరిలోపు పనులు పూర్తి చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పనులు వేగంగా జరిగే విధంగా చూస్తున్నామని వారు తెలిపారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గెలుపుతో బీజేపీలో జోష్!

(5వ పేజీ తరువాయి)

బీజేపీ అభ్యర్థివైపు మొగ్గు చూపారు. ఉపాధ్యాయ ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలవడం వల్ల ఉమ్మడి జిల్లాపరిధిలోని పార్టీ నేతల్లో జోష్ పెరిగింది. ఇదే ఉత్సాహంతో వచ్చే ఎన్నికల్లో పనిచేయాలని ఉమ్మడి జిల్లా నేతలు భావిస్తున్నారు. సమన్వయంతో ముందుకుపోయేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ పార్టీ నేతలతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీ ఉమ్మడి జిల్లా పరిధిలో సమన్వయంతో పనిచేశారు. అనుబంధ సంఘాలను రంగంలోకి దింపడంతోపాటు ఎన్నికల్లో గెలిచేలా ప్రయత్నాలను చేపట్టారు. అందరికంటే భిన్నంగా నెలన్నర రోజుల ముందే అభ్యర్థులను ప్రకటించిన పార్టీ నేతలు మండలాల వారిగా ఇంచార్జిలను నియమించి ఎన్నికలకు పనిచేశారు. పచ్చీస్ ప్రబారీ పేరుతో ఈ ఎన్నికల్లో పనిచేశారు. ఇరవై ఐదు మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని నియమించి పకడ్బందీగా పనిచేశారు. అభ్యర్థిని గెలిపించారు. ఈ గెలుపుతో ఉమ్మడి జిల్లా పరిధిలోని నేతల్లో ఉత్సాహం పెరిగింది. ఇదే ఉత్సాహంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లో కీలకమైన స్థానాలను రాబట్టేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. సర్పంచ్ నుంచి జెడ్పీటీసీ వరకు తమ ప్రాతినిధ్యం ఉండేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో కీలకమైన మండల పరిషత్‌లతోపాటు మున్సిపాలిటీలను చేజిక్కించుకునే విధంగా సమన్వయంతో పనిచేసేందుకు సిద్ధమవుతున్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ నగరంతో పాటు బోధన్, ఆర్మూర్, కామారెడ్డి, మున్సిపాలిటీల పరిధిలో కీలకమైన సీట్లను గెలుచుకున్నారు. జెడ్పీటీసీలు కూడా ఎంపికయ్యారు. ఈ దఫా ఎక్కువ గ్రామ పంచాయతీలలో ప్రాతినిధ్యం ఉండే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానిక సంస్థల్లో పాగా వేస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవడం వల్ల 42 నియోజకవర్గాల పరిధిలో తమకు మద్దతు లభించిందని పార్టీ నేతలు భావిస్తున్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూడా ఇదే ఫలితం వస్తే మరింత జోష్‌గా పనిచేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అందరూ క్యాడర్ కలిసి కట్టుగా పనిచేయడం వల్లనే ఇదిసాధ్యమైందని పార్టీ నేతలు తెలిపారు. మొదటి సారిగా ఉపాధ్యాయుల మద్దతు తమకు దొరకడం వల్ల ప్రజల మద్దతు తమకు వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ గెలుపు ఉపాధ్యాయ సంఘాలను నిరాశలోముంచగా బీజేపీకి మాత్రం ఊపునిచ్చింది.

నిలిచిన పనులకు ప్రతిపాదనలు పంపాలి

(5వ పేజీ తరువాయి)

పాఠశాల ఇన్‌చార్జీ జోనల్ ఆఫీసర్ పూర్ణ చందర్, ప్రిన్సిపాల్ గోదావరి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్ ఉన్నారు.

ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్

నిజామాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లోగల ఈవీఎం గోదాంను కలె క్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు మంగళవారం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌తో కలిసి పరిశీ లించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాంసీల్‌ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఎన్నికల సామగ్రిని భద్రపరిచిన గదులను క్షు ణ్ణంగా పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల నడుమ కొనసాగిన మరమ్మతు పనులను పరిశీలించి అధికారులకు పలు సూచన లు చేశారు. నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని పంచాయతీరాజ్ ఏఈ శంకర్‌ను ఆదేశించారు. సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించిన కలెక్టర్ అవి నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా గోదాంలోనే పూర్తిస్థాయిలో సదుపాయాలు కలిగి ఉన్న గదుల్లో భద్రపర్చాలని, చెదళ నివారణ కోసం అవసరమైన చోట పెస్ట్‌కంట్రోల్ చేయించాలని అధికారులను ఆదేశించారు. పనులను పక్కాగా జరిపించాలని ఆయన అన్నారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సిబ్బంది సాత్విక్, విజేందర్, అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

'అంగన్‌వాడీల అక్రమ అరెస్టును ఖండించాలి'

ఖిల్లా, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న మినీ అంగన్‌వాడీల ఏరియస్ వేతనాలను విడుదల చేయాలని, పెరిగిన వేతనాలను అమలు చేయాలని తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి బయలుదేరి వెళ్తున్న అంగన్‌వాడిలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించాలని సీఐటీయూ కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నిరసనలో భాగంగా ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తున్న అంగన్‌వాడీలను అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. వెంటనే పెరిగిన వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మినీ అంగన్‌వాడిలో 11 నెలలుగా బకాయిలు ఉన్న వేతనాలను విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ నిర్బంధ పాలనకు తెరలేపుతుందన్నారు. ప్రజాపాలన అంటున్న ముఖ్యమంత్రి అంగన్‌వాడీలను అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శంకర్‌గౌడ్, కోశాధికారి స్వర్ణ, గంగాధర్ పాల్గొన్నారు.

టీయూ పరిధిలోని డిగ్రీ ఫలితాలు విడుదల



టీయూ బిజినెస్ మెంట్ విభాగంలో మాట్లాడుతున్న వీసీ

డిచ్‌పల్లి, మార్చి4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ బీఏ, బీకాం, బీఎస్సీ, లైఫ్‌సైన్స్, బీఎస్సీ ఫిజికల్ సైన్స్ బీబీఏ, బీసీఏ, 1, 3, 5వ సెమిస్టర్ ఫలితాలను మంగళవారం వైస్‌చాన్స్‌లర్ యాదగిరిరావు, రిజిస్ట్రార్ యాదగిరి, కంట్రోలర్ ప్రొ.సంపత్‌కుమార్‌లు విడుదల చేశారు. బీఏలో 3534మంది విద్యార్థులు హాజరుకాగా, 998 (28.24)శాతం ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలురు 13.70 శాతం, బాలికలు 44.04 శాతం ఉత్తీర్ణులయ్యారు. బీకాంలో 5578 విద్యార్థులు హాజరుకాగ 1902 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యరు. ఉత్తీర్ణత శాతం 34.10 నమోదైంది. ఇందులో బాలురు 17.55 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 49.76 శాతం ఉత్తీర్ణులయ్యారు. బీఎస్సీ లైఫ్ సైన్స్‌లో 5644 విద్యార్థులు హాజరుకాగా, 2279 ఉత్తీర్ణులయ్యారు. 40.38శాతం ఇందులో బాలురు 17.34 బాలికలు 44.04 శాతం ఉత్తీర్ణులయ్యారు. బీఎస్సీ ఫిజికల్ సైన్స్‌లో 4199 విద్యార్థులు హాజరు కాగా, 1003 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 23.89 ఇందులో బాలురు 6.01శాతం బాలికలు 31.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. బీబీఏలో 597 విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగ 252 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 42.21 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా బాలురు 21.45 శాతం, బాలికలు 65.72శాతం, ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు తెలిపారు. బీసీఏలో 22మంది విద్యార్థులు హాజరుకాగా ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణత సాధించారని బాలురు 5శాతం, బాలికలు 50శాతం ఉత్తీర్ణత పొందరన్నారు. మొత్తం 19,574 విద్యార్థులుపరీక్షలకు హాజరుకాగ 6436 మంది ఉత్తీర్ణత అయ్యారని ఇందులో 32.88 శాతం ఉత్తీర్ణతతో బాలురు 14.58శాతం, బాలికలు 42.83 శాతం ఉత్తీర్ణులయ్యారు.

పరిశోధనలతో విప్లవాత్మక మార్పులు

టీయూలోని మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో పరిశోధనపత్రాల తయారీ అనే అంశంపై విభాగాధిపతి ప్రొ.ఆంజనేయులు అధ్యక్షతన మంగళవారం సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ యాదగిరిరావు హాజరై మాట్లాడారు. వర్సిటీల్లో క్షేత్ర స్థాయి పరిశోధనలు విప్లవాత్మకమార్పులు తెస్తాయన్నారు. యువత నూతన వినూతన మార్పులకు అనుగుణంగా పరిశోధనలు చేయలన్నారు. ఈ క్రమంలో వర్సిటీలు పరిశోధన కేంద్రాలుగా మారుతయన్నారు. ప్రిన్సిపాల్ ప్రవీణ్ మామిడాల మాట్లాడుతూ చాట్ జీపీటీ, గూగుల్, డిప్సిక్ వంటి మానవ పరిశోధనలకు సరికావని అన్నారు. కార్యక్రమంలో కన్వీనర్‌లు ప్రొ.ఖైసర్ మహమ్మద్, అపర్ణ, రాజేశ్వరి, వాణి, కిరణ్ రాథోడ్, పలు కళాశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ పరిశోధన తయారీ పట్ల అవగాహన సంపాదించుకున్నారు.


మరమ్మతులు చేపట్టిన బోరు మోటారు

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం: ఎంపీవో

ఇందల్వాయి, మార్చి4 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని ఎంపీవో రాజ్‌కాంత్ అన్నారు. మండలంలోని మేగ్యానాయక్ తండాలో నెలకొన్న తాగునీటి సమస్యపై '15 రోజులైనా పట్టించుకోరా' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎంపీవో రాజ్‌కాంత్ మిషన్ భగీరథ డీఈ ధర్మేందర్‌తో కలిసి మంగళవారం మేగ్యానాయక్ తండాలో చెడిపోయిన బోరు మోటారును సందర్శించి మరమ్మతులు చేపట్టారు. తాగునీరు వచ్చేలా చేశారు. దీంతో తండా వాసులకు తాగునీటి స మస్య తీరినట్లయ్యింది.

'రైతు సంక్షేమమే నా ధ్యేయం'

మోపాల్/సుభాష్‌నగర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తనకు రైతు సంక్షేమమే తన ధ్యేయమని కొండల సాయరెడ్డి అన్నారు. జాతీయ కిసాన్‌సంఘ్ 46వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నగరంలోని మారుతీనగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తనను జాతీయ అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్ననాటి నుంచి రైతు సంక్షేమమే ధ్యేయంగా తాను పనిచేస్తున్నాన్నారు. నిజామాబాద్ జిల్లాలోని అన్ని గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేసి రైతాంగ సమస్యల పరిష్కారం గురించి కృషి చేస్తానన్నారు. సారంగపూర్ చక్కెర కర్మాగారాన్ని తిరిగి పునఃప్రారంభించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, శివకుమార్, వీరస్వామి, వినయ్‌కుమార్, వాసుదేవరావు, దశరత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అధ్యక్షుడికి సన్మానం.

దేశంలోని అతిపెద్ద రైతు సంస్థ భారత కిసాన్‌సంఘ్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన జిల్లా వాసి కొండల సాయరెడ్డిని బీజేపీ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి స్వామియాదవ్, నగర మాజీ అధ్యక్షుడు యెండల సుధాకర్ ఘనంగా సన్మానించారు. సాయరెడ్డి బాల్యం నుంచి ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా పనిచేస్తూనే కిసాన్‌సంఘ్‌లో కొనసాగారని అన్నారు. ఆయనపై బాధ్యత పెరిగిందన్నారు. రైతు సంక్షేమం కోసం ఆయన జాతీయస్థాయిలో పనిచేస్తారని అన్నారు. జాతీయ అధ్యక్షుడిగా సాయరెడ్డిని నియమించడం జిల్లాకే గర్వకారణమన్నారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

● పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల


విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

సుభాష్‌నగర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వినాయక్‌నగర్ శిర్డీసాయి నగర్‌లో శ్రీ మావురాల రేణుక ఎల్లమ్మ దేవస్థానం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వశహించారు. ఈ కార్రమంలో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల మంగళవారం పాల్గొన్నారు. పార్టీ నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ వాసులు కలిసికట్టుగా ఆలయ నిర్మాణం చేపట్టడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో నగర మాజీ మేయర్ దండు నీతూకిరణ్, నుడా మాజీచైర్మన్ చామకూర ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు సిర్పరాజు, పార్టీ నేతలు సూదం రవి చందర్, సత్యప్రకాష్, పడకల్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లైన్‌మెన్ దినోత్సవం

సుభాష్‌నగర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయడంలో లైన్‌మెన్‌ల పాత్ర కీలకం అని డిచ్‌పల్లి డీఈ ఉత్తమ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రూరల్ సబ్ డివిజనల్ కార్యక్రమంలో లైన్‌మెన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎల్‌ఎం, ఎల్‌ఎం, ఎల్‌ఐ, ఎస్‌ఎల్‌ఐలకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతితిగా హాజరైన డీఈ ఉత్తమ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులు, లైన్‌మెన్‌లే అన్నారు. నిత్యం అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు అహర్నిశలు పనిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఏడీఈ బాలేష్‌కుమార్, రాజేందర్, శ్రీనివాస్, భాస్కర్, శంకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే జాతీయ లోక్ అదాలత్

నిజామాబాద్ లీగల్, మార్చి4 (ఆంధ్రజ్యోతి): వివిధ రకాల న్యాయ సమస్యల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ నాల్గో అదనపు జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వడ్డి హరికుమార్ తెలిపారు. ఈనెల 8న జాతీయలోక్ అదాలత్ నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలోని హాల్‌లో మంగళవారం అసిస్టెంట్ పబ్లిక్‌ప్రాసిక్యూటర్ భూసారపు రాజేష్‌గౌడ్, పోలీసు అధికారులు, నిజామాబాద్ నార్త్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఐదవ టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్, మాక్లూర్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఎక్సైజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ తదితరులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. పౌరులందరూ స్వేచా జీవులేనని, ఒకరి స్వేచ్ఛను హరించే నేరపూరిత చర్యను చట్టం అనుమతించబోదని అన్నారు. ఆస్తి తడాదాలు, వ్యక్తిగత కక్షలు, అనుకోని పరిస్థితులతో జరిగిన నేరాలకు రాజీ పడదగిన కేసులలో రాజీపద్ధతిన కేసులను శాశ్వతంగా పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో కోర్టు కానిస్టేబుల్స్ లతీఫ్, విషాన్‌గౌడ్, బాలకృష్ణ, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేపడితే చర్యలు: డీఈవో

నిజామాబాద్‌అర్బన్, మార్చి4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేపడుతున్న ప్రైవేటు పాఠశాలలపై మండల విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అధికారులు ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అనుమతులు లేకుండా, ప్రభుత్వ గుర్తింపు లేకుండా 2025-26 విద్యాన ఽవత్సరానికి కార్పొరేట్ స్కూళ్ల పేరుతో, ఇంట ర్నేషనల్ స్కూళ్ల పేరుతో ప్రవేశాలు తీసుకుంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో మండల విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వ హించి అటువంటి పాఠశాలలు నిర్వహిస్తే ఎటువంటి నోటీసులు లేకుండా మూసివేయాలని పేర్కొన్నారు. 2025-26 విద్యాసంవత్సరానికి ఎటువంటి ప్రవేశాలు తీసుకోకూడదని ఆయన ప్రైవేటు పాఠశాలలను కోరారు. జిల్లాలోని విద్యార్థులు, తల్లిదండ్రులు వారి పిల్లలను ఏదైనా పాఠశాలలో ప్రవేశాలు తీసుకునే ముందు ఆ పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు ఉందో లేదో సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు తెలుసుకొని విద్యాసంవత్సరం ప్రారంభమైన తర్వాతే అడ్మిషన్లు తీసుకోవాలని లేనిచోవారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

విద్యార్థులూ.. విజయీభవ

(5వ పేజీ తరువాయి)

కళాశాలలు, 1 బీసీ వెల్ఫేర్, 26 ప్రైవేటు జూనియర్ కళాశాలలు, 1 ప్రభుత్వ హైస్కూల్‌లలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటు

జిల్లాలో మాస్ కాపీయింగ్ నిరోధానికి పరీక్షల నిర్వాహణ కమిటీ కన్వీనర్‌గా డీఐఈవో, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 8 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, 1 హైపవర్ కమిటీ, జిల్లా పరీక్షల నిర్వాహన కమిటీల ఆధ్వర్యంలో బృందాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కాకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రతీ పరీక్షా కేంద్రంలో ఆశావర్కర్లు, ఏఎన్‌ఎంల ఆధ్వర్యంలో ఆరోగ్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పరీక్షా కేంద్రాలలో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. మంచినీటితో పాటు టాయిలెట్లు, వెళుతురు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. పరీక్ష సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేశారు.

సమస్యల నిలయంలో ప్రభుత్వ కళాశాలలు

జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రాలలో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ప్రభుత్వ కళాశాలలకు నిధులు అంతంత మాత్రంగానే వస్తుండటంతో పరీక్షల నిర్వహణ సందర్భంగా సరైన వసతులు కల్పించేందుకు నిధుల కొరత ఉంది. దీంతో ప్రభుత్వ కళాశాలలు సమస్యల నిలయాలుగా ఉన్నాయి. కనీస వసతులు లేక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయి.


ఓ పరీక్షా కేంద్రంలో హాల్ టికెట్ నెంబర్లు వేస్తున్న సిబ్బంది

వ్యవసాయ పంపు సెట్లకు దొంగల బెడద

(5వ పేజీ తరువాయి)

వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం చేసి కాపర్, ఆయిల్ చోరీ చేశారు. ఉమ్మడి మండలం మహారాష్ట్రకు సరిహద్దు ప్రాంతం కావడంతో గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్లు, వ్యవసాయ పంప్‌సెట్‌ల వద్ద తరచూ చోరీలకు పాల్పడుతున్నారు. వరుస చోరీలపై పోలీసులకు ఫిర్యాదుచేసినా ఎలాంటి ఫలితం లేకుండా పోతుందని రైతులు వాపోతున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో పటిష్ట నిఘా లేకపోవడం చోరీలకు కారణమవుతుందని ఆరోపిస్తున్నారు. కనీసం ఇకనైనా పోలీసులు రాత్రివేళ పెట్రోలింగ్ ముమ్మరం చేసి అనుమానాస్పదంగా తిరిగే వారిని పట్టు కోవాలని రైతులు కోరుతున్నారు.


మాట్లాడుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

కొమరయ్య గెలుపు కాంగ్రెస్‌కు చెంపపెట్టు లాంటిది: అర్బన్ ఎమ్మెల్యే

సుభాష్‌నగర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య గెలుపు కాంగ్రెస్‌కు చెంపపెట్టు లాంటిదని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లాకేంద్రంలోని ప్రగతినగర్‌లో మంగళవారం ఉపాధ్యాయులకు వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పట్ల శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకకు మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించిన ప్రతీ ఒక్కరికి ఈ గెలుపు దక్కుతుందన్నారు. మేధావులైన ఉపాధ్యాయులు కాంగ్రెస్‌కు గట్టి బుద్దిచెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు హామీలు తుంగలో తొక్కిమాటలతో పూటగడుపుతున్న రేవంత్ సర్కార్‌కు తగిన గుణపాఠం తగిలిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపే తెలంగాణలో రాబోయే బీజేపీ ప్రభుత్వం ఏర్పడటానికి పునాది అవుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులాచారి, తపస్ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, కొండ ఆశన్న, రెంజర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో కత్తిపోట్లు.. ఒకరికి తీవ్రగాయాలు

● ఒకరు అరెస్ట్ రిమాండ్

ఖిల్లా, మార్చి4 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని రెండోటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో గల గాజులపేట్‌లో కత్తిపోట్ల ఘటన మంగళవారం కలకలం రేపింది. ఓ కులానికి చెందిన సంఘం సమావేశం అనంతరం సంతోష్ అనే వ్యక్తి కుమారుడిని మహేష్ అనే వ్యక్తి ఎగతాలి చేశాడని, సంతోష్ ఆగ్రహంతో మహేష్‌తో గొడవ పడ్డాడు. ఈ గొడవ కాస్త తీవ్రం కావడంతో సంతోష్ తన వద్దనున్న కత్తితో మహేష్‌పై దాడిచేసి గాయపర్చాడు. వెంటనే మహేష్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సంతోష్‌ను అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రెండో టౌన్ ఎస్సై యాసిర్ అరాఫత్ తెలిపారు.

హనుమాన్‌కి ప్రత్యేక పూజలు

నిజామాబాద్ కల్చరల్, మార్చి4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సారంగపూర్ సురభి గోశాల రోడ్‌లోగల బాలహనుమాన్ మందిరంలో మంగళవారం పురస్కరించుకొని హనుమాన్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత 20 ఏళ్ల క్రితం ఓ రాతి హనుమంతుడి స్వరూపంగా ఉన్న ఈ విగ్రహం పడుకోనే ఉండటంతో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విగ్రహాన్ని నిలబెట్టి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రమేష్, శ్రీకాంత్, దినేష్, నరేష్, నిఖేష్, మహేష్, సురేష్, వివేకానంద యూత్, సారంగపూర్ సభ్యులు సాయిరాం, మహేష్, నాగరాజు, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

డాటా ఎంట్రీ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం

● ఒక్కొక్కరి నుంచి రూ. లక్ష వసూలు

ఖిల్లా, మార్చి4 (ఆంధ్రజ్యోతి): థాయిలాండ్, లావోస్ దేశాలలో డాటాఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఒక్కొక్కరి నుంచి రూ.లక్ష వరకు వసూలు చేసిన ముగ్గురు ఏజెంట్లను అరెస్టు చేసినట్లు సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. అరెస్టు అయినవారు పెద్దపల్లి జిల్లా అంతర్గావ్‌కు చెందిన ఆలకుంట సంపత్, సారంగపూర్ జగిత్యాల జిల్లా దండుగుల చిరంజీవి, మెట్‌పల్లి జిల్లా మిట్టపల్లి నర్సారెడ్డిలని చెప్పారు. బాధితులు దేశానికి తిరిగి వచ్చి ఈ ముగ్గురు ఏజెంట్లపై ఫిర్యాదు చేయగా వీరిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపర్చామని తెలిపారు. కోర్టు వీరికి 14 రోజుల జైలు శిక్ష విధించినట్లు వెల్లడించారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

డిచ్‌పల్లి, మార్చి4 (ఆంధ్రజ్యోతి): రాంపూర్ ఉన్నత పాఠశాలలో 1999-2000 బ్యాచ్ విద్యార్థులు పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనాన్ని నిర్వహించారు. రాంపూర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థులు అందరూ ఒకచోట చేరి పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు అనిత, సీమలను జాపికలను అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు రాజ్‌కుమార్, గంగాధర్, సుమన్, సురేశ్, రాజేశ్వర్, సుమలత, సువర్ణ, సుజాత, హన్మండ్లు, బాస్కర్, తదితరులున్నారు.



చికెన్ ధరలు

రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.150	రూ.220	రూ. 240
వెన్‌కాబ్(కిలో)	: రూ.160	రూ.230	రూ. 250





బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.88,900	రూ.82,000	రూ.1000

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1	: చావా (హిందీ) (10.15)
	: శబ్దం (1.35)
	: సంక్రాంతికి వస్తున్నాం (4.40)
	: అగాథియా (7.50)
	: రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (తెలుగు) (10.40)
స్క్రీన్-2	: శబ్దం (10.05)
	: చావా (హిందీ) (1.10, 7.35, 10.55)
	: మజాకా (4.30)
స్క్రీన్-3	: రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (తెలుగు) (10.10)
	: మజాకా (1.20)
	: గ్యాంగ్స్ ఆఫ్ వసేపూర్ (హిందీ) (4.25)
	: శబ్దం (7.40, 10.45)
స్క్రీన్-4	: నేనెక్కడున్నా (10.45)
	: గార్డ్ (1.25)
	: చావా (హిందీ) (4.00)
	: రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (తెలుగు) (7.20)
	: మజాకా (10.30)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1	: చావా (హిందీ) (11.00, 1.40, 4.40, 7.30, 10.20)
స్క్రీన్-2	: గార్డ్ (11.00)
	: మజాకా (1.30, 7.35, 10.30)
	: రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (4.40)
స్క్రీన్-3	: రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (1.40, 7.30)
	: శబ్దం (4.40, 10.20)

దేవి	: మజాకా (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్	: చావా (హిందీ) (11.00, 2.00, 6.00, 9.00)
విజయ్	: సంక్రాంతికి వస్తున్నాం (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహాల్	: తండేల్ (11.30, 2.30, 6.30, 9.30)

- నిజామాబాద్ అర్బన్